ప్రజాశక్తి

శనివారం 09 మార్చి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఆలయాలు కిటకిట



విజయవాడ దుర్గాఘాట్లో జల్లు స్నానాలు చేస్తున్న సందర్శకులు, కృష్ణానది తీరంలో స్నానాలు చేస్తున్న జన సందోహం; యనమలకుదురు శివాలయం వద్ద భారీ ప్రబలలు

(వార్తలు లోపలి పేజీల్లో)

టిడిపి, జనసేన వ్యూహం...

లాభమా? నష్టమా?

- బిజెపితో జట్టు కట్టడంపై నేతల పెదవి విరుపు
- లాభనష్టాలపై నేతల్లో తర్జనభర్జన
- మైనార్టీలు, దళితుల ఓట్లు దూరమవుతాయని ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బిజెపితో పొత్తుపై టిడిపి, జనసేన నేతలు పెదవి విరుస్తున్నారు. బిజెపితో పొత్తు ప్రధాన ప్రతిపక్షం టిడిపి, దీంతో పొత్తు పెట్టుకున్న జనసేన పార్టీలకు ఏ మేరకు లాభం చేస్తుంది ? లేక ఆపార్టీలు తీసుకున్న నిర్ణయం తప్పిదంగా మారుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కీలకంగా ఉన్న మైనార్టీల ఓట్లు దూరం అవుతాయని టిడిపిలోని కొందరు నేతలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క టిడిపి, జనసేన పార్టీలకు ఉన్న ఓట్లు కలిస్తే జిల్లాలో అత్యధిక స్థానాలు గెలచుకోవడం సాధ్యపడుతుందని ఆపార్టీకి చెందిన మరి కొందరు నేతలు లెక్కలు వేస్తున్నారు.

టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఎన్నికల బరిలో దిగడానికి రంగం సిద్ధమవుతోంది. పొత్తులో భాగంగా ప్రధాన ప్రతిపక్షం టిడిపి కృష్ణాజిల్లాలో బిజెపికి సీటు కేటాయించే పరిస్థితి లేదు. మచిలీపట్నం పార్లమెంట్, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలు జనసేనకు కేటాయిస్తారనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఆరు అసెంబ్లీ స్థానాల్లో పెనమలూరు మినహా మిగిలిన ఐదు అసెంబ్లీ స్థానాలకు టిడిపి అభ్యర్ధులను ప్రకటించింది. మచిలీపట్నం కొల్లు రవీంద్ర, పెడన కాగిత కృష్ణప్రసాద్, పామర్రు వర్ల కుమార్‌రాజా, గుడివాడ వెనిగండ్ల రాము, గన్నవరం యార్లగడ్డ వెంకట్రావు పేర్లను టిడిపి అధికారికంగా ప్రకటించింది. అవనిగడ్డలో మాజీ మంత్రి, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్‌తోపాటు ఆయన అనుచరులు ఏ మేరకు జనసేన అభ్యర్ధికి సహకరిస్తారనేది వేచి చూడాలి. ఖరారైన అభ్యర్దులు నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. తాజాగా టిడిపి, జనసేన అధినేతలు బిజెపితో ఎన్నికల పొత్తును కుదుర్చుకునే పనిలో పడ్డారు. ఢిల్లీలో బిజెపి నేత అమిత్‌షాతో చర్చలకు ప్రయత్నించారు. అయితే ఈ చర్చలు శనివారానికి వాయిదా పడినట్లు వార్తలు వస్తున్నాయి.

గణనీయంగా దళితులు, మైనార్టీల ఓట్లు

బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు, దళితులపై దాడులు జరిగాయి. పలు సందర్భాల్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో ముస్లిములపై, మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన దారుణ మారణకాండలను ముస్లిం, క్రైస్తవ సంఘాలు ఖండిస్తూ నిరసనలకు దిగాయి. కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంతోపాటు జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో పెద్దఎత్తున నిరసన తెలిపాయి. దీనికి తోడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను అమలు చేయకపోవడం, కృష్ణా డెల్టాకు కీలకమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు విడుదల చేయకపోవడం, వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించకపోవడం కారణంగా ప్రజలకు కలుగుతున్న నష్టాలపై ప్రజాసంఘాలు నాయకులు, రైతు నాయకులు పలు సందర్భాల్లో జిల్లాలో నిరసనలు తెలిపారు. రౌండ్‌టేబుల్ సమావేశాలు, ఇతరత్రా ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాయి. ఈ క్రమంలోనే బిజెపిపై జిల్లా ప్రజల్లో ఒకింత వ్యతిరేకత ఉంది. బందరు, పెడన, గుడివాడ, పెనమలూరు, గన్నవరం తదితర నియోజకవర్గాల్లో ముస్లిం మైనార్టీలకు అత్యధికంగా 25 వేల నుంచి అత్యల్పంగా 12 వేల వరకు ఓట్లున్నాయి. క్రైస్తవులు, దళితుల ఓట్లు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ప్రభావశీలంగా ఉన్నాయి. బిజెపితో పొత్తు కారణంగా టిడిపి, జనసేనకు మైనార్టీలు, దళితుల ఓట్లను దూరమయితే మూడుపార్టీల కూటమికి (మిగతా 6లో)

సమసమాజ నిర్మాణంతోనే మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం

సమసమాజ నిర్మాణం జరిగితేనే మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం లభిసుతందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా వివిధ సంఘాల ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలు, మహిళలకు సత్కారాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు నిర్వహించారు.

(వార్తలు లోపలి పేజీల్లో)

నేడు సిపిఎం ఆదివాసీ జనరక్షణ దీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : గిరిజన ప్రాంతాలకు స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని, జిఓ నెంబరు మూడుపై ఆర్డినెన్స్ ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్లతో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన శనివారం ఉదయం 11 గంటలకు విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నా చౌక్‌లో ఆదివాసీ జనరక్షణ దీక్ష జరుగుతుంది. ఈదీక్షలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, డిఎస్‌సి అభ్యర్థి పులి అశోక్, విఆర్‌పురం ఎంపిపి కారం లక్ష్మి, కూనవరం మండలం పెద ఆర్యాలు సర్పంచ్ మడకం నాగమణి పాల్గొంటారు.

సవాల్‌గా ట్రాఫిక్ నియంత్రణ

- మైక్‌ల ద్వారా కంట్రోల్ చేస్తున్న సిబ్బంది
- అమలు కాని ఐటిఎంఎస్
- వాహనదారులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

"ఎంజి రోడ్డు వాహనాలు ముందుకు కదలాలి..ఈనాడు వైపు వెహికల్స్ ఆగాలి..నిర్మలా కాన్వెంట్ నుంచి వచ్చే వాహనాలు రావాలి.. ఫకీర్‌గూడెం నుంచి వాహనాలు ఆగాలి.. ఆటో పక్కకు జరుగు..లారీ రాంగ్ రూట్‌లో వస్తుంది ఫోటో తీయ్యండి.." ఇది నిత్యం బెంజిసర్కిల్‌లో వినిపించే మాటలు. ఇలా ట్రాఫిక్ సిబ్బంది మైక్‌లో చెబుతూ వాహనాల రాకపోకలను కంట్రోల్ చేస్తుంటారు. ఆ మాటలు చౌరస్తాలో ఉన్న వాళ్లకే తప్ప కాస్త దూరం ఉన్న వారికి వినిపించవు. ముందున్న వారు కదిలితే ట్రాఫిక్ వదిలారని తర్వాత వాహనాలు కదులుతాయి. నిర్మలా కాన్వెంట్ సర్కిల్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు ఇలానే ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తుంటారు. అదే సిగ్నల్ ఉంటే మూడు వందల మీటర్ల దూరంలో ఉన్న వారికి కూడా కనిపిస్తాయి. దానిని అనుసరించి ఆగడమో, వెళ్లడమో జరుగుతుంది. సిగ్నల్ సిగ్నల్ లేకపోవడం వల్ల కొన్ని నిమిషాలపాటు వాహనాలు నిలిచిపోతున్నాయి. దీంతో ఫర్లాంగ్ దూరం వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇక పీక్ అవర్స్‌లో అయితే తిప్పలు తప్పడం లేదు. ఒక వేళ విఐపిలు వస్తున్నారంటే ఇక వారు వెళ్లేంత వరకు ఆ రూట్‌లో వాహనాలు నిలిచి పోవాల్సిందే. విజయవాడ నగరం రాజధాని ప్రాంతంగా మారిన తర్వాత వాహనాలతోపాటు భారీగా ట్రాఫిక్ పెరిగింది. దీంతో ట్రాఫిక్ నియంత్రణ సవాల్‌గా మారింది.

2013లో ప్రతిపాదనలు

పెరుగుతున్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు విఎంసి, ట్రాఫిక్ పోలీసులు ప్రణాళిక రూపొందించారు. ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటిఎంఎస్) ద్వారా వాహనాల రద్దీని నియంత్రిచాలని నిర్ణయించారు. ఈ విధానాన్ని 2013లో తెరపైకి తెచ్చారు. ఆ మేరకు ప్రతిపాదనలు కూడా రూపొందించారు. కానీ అది ప్రతిపాదనలకే పరిమితమైంది. గతేడాది దీనిని (మిగతా 6లో)

వైసిపి అభ్యర్థులపై స్పష్టత !!

- వైసిపి మచిలీపట్నం, అవనిగడ్డ ఇన్చార్జుల మార్పు
- ఆరు నియోజకవర్గాలపై స్పష్టత
- గన్నవరంపై ఇంకా వీడని ఉత్కంఠ !

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : వైసిపి మచిలీపట్నం పార్లమెంట్, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జులను ఆ పార్టీ అధిష్టానం మార్పు చేసింది. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా సింహాద్రి రమేష్ బాబును నియమించింది. గతంలో రమేష్‌ను మచిలీపట్నం పార్లమెంట్ ఇన్చార్జుగానూ, చంద్రశేఖర్‌ను అవనిగడ్డ అసెంబ్లీ ఇన్చార్జిగానూ నియమించిన విషయం తెలిసిందే. వైసిపి తాజాగా చేసిన మార్పులతో జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరు స్థానాలకు పోటీ చేసే అభ్యర్ధులపైన స్పష్టత వచ్చింది. మచిలీపట్నంలో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), అవనిగడ్డలో సింహాద్రి రమేష్‌బాబు, పెడనలో ఉప్పాల రమేష్(రాము), పామర్రులో కైలే అనిల్‌కుమార్, పెనమలూరులో జోగి రమేష్, గుడివాడలో కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ప్రచారం ప్రారంభించారు. గన్నవరం సీటుపై వైసిపిలో ఇంకా సందిగ్ధత వీడలేదు.

చిరువ్యాపారులకు అండగా సిపిఎం : బాబూరావు

వార్త 8లో

మాట్లాడుతున్న ఎంపి కేశినేని నాని

'మేము సిద్ధం'లో ఎంపి కేశినేని, ఎంఎల్ఎ సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని కోదాడ రోడ్డు బి.కన్వె న్షన్‌లో జగ్గయ్యపేట పట్టణ బూత్ కమిటీ సభ్యులతో 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని ఎంపి కేశినేని శ్రీనివాస్ నాని, ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి తమ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2.56 లక్షలు కోట్లతో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేశారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు, ఏర్పాటు చేశామని, పట్టణంలో 14 కోట్లతో ఫోర్ లైన్ నిర్మాణం పూర్తి చేశామని, మరికొద్ది రోజుల్లో హైవే బస్టాండు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

శివాలయం కిటకిట

ప్రజాశక్తి - మైలవరం : మహాశివ రాత్రిని పురస్కరించుకుని మండలంలోని వెల్వడం గ్రామంలో బాల కోటేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం 4 గంటల నుంచి కోనేరు వద్ద పితృదేవతలకు పిండ ప్రదానాలు చేసి కోనేరులో స్నానాలు ముగించుకొని బాలకోటేశ్వర స్వామి ఆలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా జల్లు స్నానాలు, మహిళలకు స్నానాల అనంతరం దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకమైన వసతి సౌకర్యాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. బాల కోటేశ్వర స్వామి ఆలయం ధ్వజస్తంభం వద్ద భక్తుల తోపులాట జరిగింది. మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెల్వడం గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన వారు శివరాత్రికి గ్రామం చెరుకుని ప్రభలు ఏర్పాటు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అభిషేకాలు, ప్రభల ఊరేగింపు వైభవంగా జరిగింది. మైలవరం పరిసర ప్రాంతాల వారే కాక తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు కూడా మొక్కులు చెల్లించుకున్నారు సుమారు లక్ష మంది వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. **వనటౌన్ :** శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకిలాద్రి దుర్గమ్మను శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా అమ్మవారి, స్వామి వారి దర్శనార్ధం విశేషంగా సందర్శకులు విచ్చేశారు. రద్దీ దృష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్. రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలు, నిర్వహించగా యాత్రికులు అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నారు. **కంచికచర్ల :** మహా శివరాత్రి పురస్కరించుకుని మండలంలోని పలు శైవ క్షేత్రాలు యాత్రికులతో కిటలాడాయి. శుక్రవారం ఉదయాన్నే స్థానిక శివాలయం, శివసాయి క్షేత్రం, పరిటాల, మోగులూరు, మున్నలూరు, చెవిటికల్లు, గని ఆత్కూరు, కీసర, పెండ్యాల తదితర గ్రామాల్లో శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. చెవిటికల్లులో కృష్ణానదిలో నీటి పాయలేకపోవటంతో నదిలో ట్రాక్టర్ ద్వారా అమరావతి పాయ వైపు ప్రయాణం చేశారు.

ముత్యాల వెంకటాచలం మృతి తీరని లోటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైసిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల వెంకటచలం మృతి పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. వెంకటచలం అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఆయన అంతిమయాత్రలో ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు, రాష్ట్ర నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు పాల్గొన్నారు. నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి శ్రీరాం రాజగోపాల్ జగ్గయ్యపేట పట్టణంలోని నకాసి బజారులో గల వెంకటాచలం గృహంలో ఆయన భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అన్న ప్రసాదం పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహా శివరాత్రి వేడుకలు పురస్కరించుకొని ప్రతి ఏడాది నూకల మురళి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా వేలాది మంది యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది

కూడా విజయవాడలో శుక్రవారం దుర్గ గుడి వద్ద యాత్రికులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కదంబం, చక్కెర పొంగలి, పప్పు పొంగలి, టమోటా బాత్, బూందీ లడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ శివ సుబ్రమణ్యం, వందనం శ్రీనివాస రావు, నూకల నాగేశ్వర రావు, వక్కలగడ్డ దీపక్ తదితరులు ప్రసాదాలు అందజేశారు.

అన్నదానం

జగ్గయ్యపేట : పట్టణంలోని ముక్త్యాల రోడ్డు బంగారు కొట్ల సెంటర్‌లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జగ్గయ్యపేట 1990-91 సంవత్సర పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. స్థానిక రాంకో సిమెంట్స్ జయంతిపురం వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు గట్టు భీమవరం వద్ద గల కొంగరమలై గట్టు వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం నీళ్లు, పులిహోర ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎస్.వి.ఆర్.కె.మూర్తిరావు, సీనియర్.డి.జిఎం - హెచ్.ఆర్ రామకృష్ణ సాయి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

యాత్రికులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ: స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లో మహాశివరాత్రి సందర్భంగా విచ్చేసిన యాత్రికులకు వెంకట్ రెడ్డి ఏర్పాటు చేసిన పులిహోరను డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ పంపిణీ చేశారు. ఆళ్ళ విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆళ్ళ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మజ్జిగ డిప్యూటీ మేయర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లా రావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : తోటి వారికి సహాయం చేసే అవకాశం రావడం అదష్టం గా భావించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ది ఏపీ స్టేట్ సభ్యుడు లయన్ చలసాని అజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శు

క్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లి హరిత ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సమీపంలో రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న మంగమ్మ అనే మహిళకు ఆర్థిక సహాయం (రూ. 11 వేలు) చేశారు. చలసాని అజయ్‌కుమార్ అతిథిగా హాజరై ఆమెకు నగదును అందచేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లి హరిత అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు, కార్యదర్శి ఫణి, లయన్స్ సభ్యులు యోగా మాస్టార్ అంకాల సత్యనారాయణ, కామ్రేడ్, శ్రీనివాసరావు, బెజవాడ బార్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా కృష్ణకుమారి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగ అధ్యక్షురాలుగా నాళ్ళ వెంకటకష్ణకుమారి నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ సంఘం నామినేటెడ్ పోస్టుల జరిగిన విస్తరణ విషయం తెలిసిందే. కృష్ణకుమారి భర్త చిన్న సత్యంబాబు ఇటీవల వరకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొనసాగి, ప్రస్తుతం కష్ణాజిల్లా కార్యవర్గంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

రేపు మండల పరిషత్ వద్ద ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - గంపలగూడెం : శనివారం ఉదయం పేదలకు ఇంటి స్థల పట్టాల పంపిణీ జరుగుతున్నట్లు ఎంపిడిఒ పివిఎస్.నాగేశ్వరరావు తెలిపారు. మండల వ్యాప్తంగా, పలు గ్రామాల్లో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పట్టాలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) అందజేయనున్నట్లు వివరించారు. ముందుగా, మేడూరులో సచివాలయం, అమ్మిరెడ్డిగూడెంలో సచివాలయంతో పాటు రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాలను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామి దాసు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని నాగేశ్వరరావు వివరించారు.

సామినేనిని సన్మానిస్తున్న దృశ్యం

గుడి నిర్మాణానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రానున్న ఎన్నికల్లో పెత్తందారులతో తలపడుతున్న నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా ఉండాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండలంలోని ముక్త్యాల గ్రామంలోని ఎస్టి ఎరుకల కాలనీలో శ్రీ ఎరుకల నాంచారమ్మ తల్లి గుడికి స్థలాన్ని కేటాయించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతిపక్ష టిడిపిని వీడి పలువురు వైసిపిలో చేరారు.

మహిళల హక్కులపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కంచికచర్ల : కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ చట్టం, ర్యాగింగ్ తీవ్రతను బట్టి చట్టంలో ఉన్న పలు శిక్షల గురించి న్యాయవాది కె.నాగేశ్వరరావు వివరించారు. కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళల న్యాయపరమైన హక్కుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు గుర్తైతే పోష్ యాక్ట్, ఆస్తి హక్కు, 1937 వ సంవత్సరం నుండి 2005 వ సంవత్సరం వరకు ఉన్న వివిధ చట్టాలు గురించి సోదాహరణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ మాట్లాడుతూ మహిళల హక్కులు సోదాహరణలతో వరుస క్రమంలో వివరించుట వలన విద్యార్థులు తేలికగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ఇంజనీరింగ్, డిప్లమా విద్యార్థినులు

నీళ్ల ట్యాంకర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంతో పాటు నియోజకవర్గ అభివద్ధిలో భాగంగా రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని

ప్రజల దాహార్తిని తీర్చేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు ఎంపి నిధులతో 27 వాటర్ ట్యాంకర్లను పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఎంపి కేశినేని శ్రీనివాస్ నానితో కలిసి ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలంలోని పలు గ్రామాల ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ఒక్కొక్కటి 2.50 లక్షల రూపాయల విలువ కలిగి 5000 లీటర్ల సామర్థ్యం కలిగిన నీళ్ల టాంకర్స్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా 56 నీళ్ల టాంకర్స్ కు 1.40 కోట్ల రూపాయలు ఎంపీ నిధులు వెచ్చించినట్లు తెలిపారు.

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ముక్త్యాల రోడ్డు బంగారు కొట్ల సెంటర్‌లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు యూత్ అసోసియేషన్ వాసవి క్లబ్ నందనవనం, వాసవి క్లబ్ ఆనందవనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవికాలం చలివేంద్రం శుక్రవారం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా ముక్త్యాల వెళుతున్న యాత్రికుల కోసం తాగునీరు, మజ్జిగ, పులిహోర, రవ్వ కేసరి, దద్ధోజనం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూకల బాలకృష్ణ, నోముల రఘు, మద్దుల ఉమామహేశ్వరరావు, రాయపూడి శ్రీకాంత్, చెత్తలూరి చంద్రశేఖర్, వెంకట సుబ్బారావు, కాటగాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో సోమేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి పెద్ద ఎత్తున యాత్రికులు ఉదయాన్నే ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లాలాహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ ప్రారంభించి మాట్లాడారు. పలు కార్యక్రమాల్లో

జగ్గయ్యపేట

వీరులపాడు

తాగునీరందిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాగుల్ మీరా రామారావు కొమ్ము మధు లాల్ మహమద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. **(ప్ర.వి)**

గన్నవరంలో...

గుడ్లవల్లేరులో...

గుడివాడలో...

మోపిదేవిలో...

మహిళామణులకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం: మహిళలు సాధించిన ప్రగతే దేశ కొలమానమని గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మహిళలకు సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి దేవరపల్లి విక్టర్‌బాబు అధ్యక్షత వహించారు. చంద్రశేఖరరావు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు అత్యుత్తమంగా రాణిస్తున్నారని అన్నారు. గన్నవరం జడ్పిటిసి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ప్రజ్ఞ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ రాజరాజేశ్వరిలను మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించారు. అదే విధంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎం భవానీని ఘనంగా సన్మానించారు. **గుడ్లవల్లేరు:** ప్రతి మహిళ అన్ని రంగాల్లో ప్రత్యేక స్థాయిలో ఉండాలని డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కనకదుర్గను, సచివాలయ, పంచాయతీ మహిళ సిబ్బందిని, మహిళా వాలంటీర్లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** మహిళలకు అసంఘటిత రంగంలో సమాన హక్కులు సమాన పనికి సమాన వేతనం కరువయ్యాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన కేంద్రం, ఇన్నర్ వీల్ క్లబ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కనీస వేతనాలు ఉపాధి ఉద్యోగ భద్రత లేని సమాజం కోసం అనునిత్యం మహిళలు పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా టైలరింగ్ టీచర్ స్వర్ణలత, పారిశుధ్య కార్మికురాలు ధనాల కనకదుర్గలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు నార్ల సుధారాణి, ఉషారాణి, విజ్ఞాన కేంద్రం తరపున బి కీర్తి, నెమ్మది నాగమణి, ప్రశాంతి పాల్గొన్నారు. **పామర్రు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘంటసాల ఎన్టీఆర్ కళాపీఠం అధ్యక్షులు కాటూరు వెంకట మురళీకృష్ణ ఆధ్వర్యంలో పామర్రు రైతు బజారులో కూరగాయలు అమ్ముకునే మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ స్త్రీలు తమ హక్కుల సాధనకై నడుం బిగించి ముందుకు సాగాలని, వారికి అన్నివేళ కళా పీఠం అండదండలు ఉంటాయని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ దేశంలో మహిళా సాధికారికత మాటలకే పరిమితం అయిందని, ఆచరణలో మహిళలు అనేక రకాలుగా దోపిడీకి, అవమానాలకు, వంచనాలకు గురి చేయబడుతున్నారని, ఈ పరిస్థితి మారాలంటే, ప్రతి స్త్రీ తమ హక్కుల సాధనకై నడుంబిగించి పోరాటానికి సిద్ధపడాలని అన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఇఓ బలిజేపల్లి శ్రీనివాసరావు, మేడేపల్లి వెంకట శివబ్రహ్మేశ్వరరావు, కాటూరు నాగభూషణం, కొల్లాబత్తుల సాల్మన్‌రాజు, బల్లిపర్రు సర్పంచ్ బొప్పన స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డలో వైసిపి, టిడిపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం వైసీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన వారు, పారిశుధ్య కార్మికులకు సత్కరించారు. విశ్రాంతి ఉపాధ్యాయురాలు కవి సింహాద్రి పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సింహాద్రి వికాస్, జిల్లా అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ పిఏసిఎస్ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, మోపిదేవి మాజీ ఎంపీపీ మర్రే జయలక్ష్మి, దివి యుగంధర్ పాల్గొన్నారు. **గుడివాడ:** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కెటిఆర్ మహిళా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో కెటిఆర్ కళాశాల ప్రిన్సిపల్ వి.సుజాత, వైస్ ప్రిన్సిపల్ ఎం.గాయత్రి, ఎజికె హెచ్.ఎం, ఇన్‌చార్జి ఎం.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, నవభారత్ ఖాదీస్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, తెలుగుభాషా సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** మండల పరిధిలోని పాగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం.ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిని సత్కరించారు. **మోపిదేవి:** మహిళలు అన్ని రంగాలలో మరింత ముందంజలో నిలవాలని అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ అన్నారు. పెదకళ్లేపల్లి గ్రామంలో శుక్రవారం మహిళా దినోత్సవం డిఎస్పీ మురళీధర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పి నాగరాజు, చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్, మోపిదేవి ఎస్సై వీరవెంకటసత్యనారాయణ, చల్లపల్లి ఎస్సై చినబాబు పాల్గొన్నారు.

పామర్రులో...

చల్లపల్లిలో...

ఉయ్యూరులో...

కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యం : అనూష

ప్రజాశక్తి-చల్లపల్లి: మహిళల్లో వచ్చే కేన్సర్‌ను ముందస్తు వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చని డాక్టర్ అనూష అన్నారు. మండల పరిధిలోని వక్కలగడ్డలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కమల నెహ్రూ మహిళా మండలి ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయవాడలోని మిత్ర వైద్యశాల వైద్యురాలు అనూష మాట్లాడుతూ మహిళల్లో సంభవించే కాన్సర్ పై అవగాహన కల్పించారు. ముందస్తు వాక్సిన్ ద్వారా నివారించవచ్చని తెలిపారు. 26 సంవత్సరాల్లోపు వయసు ఉన్న మహిళలు వ్యాక్సినేషన్ ద్వారా కేన్సర్ బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువు ద్వారానే అది సాధ్యమవుతుందని ప్రతి ఆడపిల్లని ఉన్నత చదువులు చదివించే దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఆడవారు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మల్లుపెద్ది రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, ఉప సర్పంచ్ హేమలత, కమలా నెహ్రూ మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు హనుమానుల రాణీకుమారి, మైనేని కమల, వక్కలగడ్డ పిఏసిఎస్ అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : నాగకుమారి

ప్రజాశక్తి-పెడన: మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని మునిసిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వయోపరిమిత లేకుండా అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. అందువల్లనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీటవేశారన్నారు. ఇళ్ల పట్టాలు, పలు రుణాలు, సంక్షేమ పథకాలు మహిళలకు కేటాయించడం స్ఫూర్తిదాయకమన్నారు. ముందుముందు రోజుల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలు అగ్రస్థానానికి చేరే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పెదపారుపూడి: విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పెదపారుపూడి మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు: మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కార్తికేయ వైద్యసేవ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక శివాలయం రోడ్డులో శుక్రవారం చల్లని తాగునీటి చలివేంద్రాన్ని ట్రస్టు చైర్మన్ కార్తికేయ ప్రారంభించారు. వేసవిలో చల్లని తాగునీరు అందించడం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టామని ట్రస్టు చైర్మన్ కార్తికేయ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసు, జనసేన నాయకుడు శివప్రసాద్ పాల్గొన్నారు.

నందివాడలో రాము పర్యటన

ప్రజాశక్తి-గుడివాడ (నందివాడ): నందివాడ మండలంలోని పుట్టగుంటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టిన గుడివాడ టిడిపి ఇంచార్జ్, అభ్యర్థి వెనిగండ్ల రాముకు గ్రామ సెంటర్లో ప్రజానీకం శనివారం ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామాల్లో రోడ్ల దుస్థితిపై సెల్ఫీ చాలెంజ్ చేశారు. దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

50 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామనగరంలోని కీర్తి వైద్యశాలలో అంతర్జాతీయ జ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఉచితంగా డాక్టర్ కీర్తి ఓపి, స్కానింగ్, సర్వికల్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు ఉచితముగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 50 మంది మహిళలకు వైద్య సేవలు సేవలు అందించినట్లు డాక్టర్ కీర్తి తెలిపారు. ఆసుపత్రి వచ్చిన ప్రతి మహిళకు కేన్సర్‌పై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగ మహిళలకు తమ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఎన్నికల విధులపై అవగాహన అవసరం : రాజాబాబు

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎన్నికల ప్రక్రియలోని నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఎన్నికలు, కౌంటింగ్ వంటి ప్రక్రియలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికలపై కార్యశాల నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం విధి విధానాలపై విశ్రాంత అధికారి, ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ లో పనిచేస్తున్న చక్రపాణిచే వారికి అవగాహన కల్పించారు. గత 2019 ఎన్నికలకు ఇప్పటికీ ఏ ఏ మార్పులు జరిగాయి, వివిధ రకాల అధునాతన సాంకేతికతో కూడిన యాప్‌ల వినియోగం గురించి, నామినేషన్ల దాఖలు ఎలా చేయాలి, ఉపసంహరణ, పరిశీలన, అఫిడవిట్లు ఎలా సమర్పించడం, సివిజిల్ పోస్టల్ బ్యాలెట్ ఈటిపిబిఎస్, హెూం ఓటింగ్ తదితర ఎన్నికల ప్రక్రియలపై కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, నియోజకవర్గాల ఆర్వోలు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, వెంకటరమణ, శ్రీదేవి, బాలసుబ్రమణ్యం, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ దుర్గా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - భవానీపురం : అమ్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమంలో భాగంగా తెలుగు యువత నాయకుడు మాధవ తల్లి రాళ్లపూడి రాధకుమారి జ్ఞాపకార్థం శుక్రవారం 42వ డివిజన్ ప్రియదర్శిని కాలనీ ప్రాంతంలోని అపార్టుమెంటులో నివాసం ఉంటున్న కె.తులసీరామ్‌ను పక్షవాతంతో బాధపడుతున్న ఆయనని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మాధవ తల్లి రాళ్లపూడి రాధా కుమారి జ్ఞాపకార్థంగా బియ్యం బస్తా, పచారి సరుకులు ఆర్థిక సహాయం చేశారు. గూడేల.మహేష్, గాలిబ్ షాహిద్, ఎ.మె జగదీష్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి శుక్రవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబా బు, కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి ఆలయ ప్రధానార్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి వారు శ్రీ అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ సంపత్ కుమార్, ఐఎఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఊర్మిళానగర్ బ్రహ్మం గుడిలో ఎంఎల్ఏ వెలంపల్లి పూజలు (వన్‌టౌన్)

పలు చోట్ల శివరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం పశ్చిమ నియోజక వర్గంలో పలు దేవాలయాలలో, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజ కార్య క్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు మాజీ మంత్రి, సెంట్రల్ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని పూజ నిర్వహించారు. స్థానిక 43వ డివిజన్ ఊర్మిళానగర్ సెంటర్‌లో గల బ్రహ్మం గుడి వద్ద జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక 37వ డివిజన్ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాత శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండలంలోని పలు శివాలయాలు భక్తులతో పోటెత్తినాయి. మహా శివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయంలో యాత్రికులు, గ్రామ ప్రజలు తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. ఆలయ అర్చకులు రేలంకి సందీప్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి మహా అర్చనలు నిర్వహించారు. గ్రామంలోని అంభి కేశ్వర స్వామి ఆలయంలో కూడా అర్చకులు అభిషేకాలు ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. **జగ్గయ్యపేట:** మండలంలోని ముక్త్యాల గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ కోటిలింగాల హరిహర మహా క్షేత్రంలలో ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకొని యాత్రికులు పోటెత్తారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుంటూరు జిల్లా, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, సూర్యాపేట జిల్లా నుండి సైతం భక్తులు వేలాదిమంది విచ్చేసి తెల్లవారుజాము నుండి పవిత్ర కృష్ణా నదిలో స్నానమాచరించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట నుండి ప్రత్యేకంగా డిపో బస్సులను ముక్త్యాలకు ఏర్పాటు చేశారు. శ్రీ కోటిలింగాల హరి హర క్షేత్రంలో సైతం భక్తులు విశేషంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సందర్భంగా బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ అధ్వర్యంలో గంగూరులోని పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ మహిళలను ఘనంగా సత్కరించారు. నగరానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చదలవాడ సుధ, క్రెం బ్రాంచ్ ఏసిపి డాక్టర్ కె.స్రవంతి రాయ్, టేబుల్ టెన్నిస్ వరల్డ్ ఛాంపియన్ డాక్టర్ కె. స్పూర్తి, పారిశ్రామిక వేత్త రాధా రాని ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ చైర్మన్ ఎ.విజయ బాబు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సదిస్తున్నరని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం గౌరవంగా ఉందని అన్నారు. **వన్‌టౌన్ :** ఎపి మహిళా సమాఖ్య విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య జెండా ఆవిష్కరించారు. లెనిన్ భవన్ వద్ద జెండాను మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు కొరగంచి దుర్గాంబ, దాసరి భవన్ వద్ద జెండాను నగర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా, స్వేచ్ఛగా వారి వారి రంగాలలో, కుటుంబ వ్యవహారాలలో నిర్ణయాలు తీసుకున్నప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందన్నారు. నగర అధ్యక్షులు ఓర్సు భారతి, నగర నాయకులు డి.సీతారావమ్మ, తదితరులు పాల్గొన్నారు. మహిళా శక్తి అజేయమని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) కొనియాడారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా భవానీపురంలోని గయాసుద్దీన్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మహిళలను గయాసుద్దీన్ సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్ల గయాసుద్దీన్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ళ రాధారెడ్డి, జయలక్ష్మి నాయుడు, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక లక్కిరెడ్డి హనుమ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో విమెన్ ఎంపవర్మెంట్ సెల్‌కు ఆర్డినేటర్ బి.సుభాషిని, విద్యార్థినిలు పాల్గొన్నారు. **కంచికచర్ల :** మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం కంచికచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పేరకలపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మహిళలను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లగిరి వెంకట్రావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అభినందనలు తెలిపి సన్మానించిన గయాసుద్దీన్ (వన్‌టౌన్)

అంతకు ముందు గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా మహిళలు మహిళా దినోత్సవ కేక్ కట్ చేశారు. కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మహిళా సాధికారక విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం పాల్గొన్న ప్రసంగించారు. ఈ సందర్భంగా జడ్జి వి. లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు సమానమైన పాత్ర ఉందని, గృహహింస చట్టం, సిఆర్‌పిసి యాక్ట్ మొదలగునవి మహిళలు గౌరవంగా నివసించడానికి చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ మాట్లాడుతూ కుటుంబ అభివద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదని, మహిళలు అన్నీ తానై కుటుంబాన్ని చక్కబెట్టుకుంటుందన్నారు. కళాశాల నిర్వహించిన ఆత్మరక్షణ శిక్షణ తరగతుల విద్యార్థులకు ముఖ్య అతిథి, ప్రిన్సిపల్ ప్రశంసా పత్రాలు బహూకరించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ఇంజనీరింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను, యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు, సామినేని ప్రశాంత్ బాబు, వైసిపి మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా భారత మంత్రిత్వ శాఖ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్రం విజయవాడ వారి సౌజన్యంతో నారీశక్తి ఫిట్ నెస్ రన్స్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు పరుగు పందెం నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉమెన్ ఫిట్ ఇండియా హిట్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, రెవ హన్సవిజయ్ , రెవ జి విశ్వనాథ్, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ మరీదు కోటేశ్వరరావు, రత్న, అన్నపూర్ణ, సింధు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మహిళ కన్వీనర్ ఎస్.కె.జాహిదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం ఎస్టీ గురుకుల పాఠశాల అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా మహిళ కన్వీనర్ ఎస్.కె.జాహిదా అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కంచికచర్ల మండల అధ్యక్షుడు మాధవ్,టి.త్రివేణి,నాయకులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో వేడుకల్లో నాని, సామినేని, మహిళలు

కంచికచర్లలో

మైలవరం

నందిగామ

బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ (విజయవాడ అర్బన్)

రెడ్డిగూడెం

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జెండావిష్కరణ (వన్‌టౌన్)

దుర్గమ్మకు మంగళగిరి చేనేత పట్టు వస్త్రాలు

ప్రజాశక్తి వన్‌టౌన్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బెజవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి శ్రీ శివభక్త మార్కండేయ వంశ శుక్రవారం చేనేత పట్టువస్త్రాలను సమర్పించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై వారం రోజుల పాటు ప్రత్యేకంగా తయారు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి శివభక్త మార్కండేయ వంశీకులు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం ప్రధాన కైంకర్య పరులుగా మార్కండేయ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు గంజి చిరంజీవి-రాధ దంపతులు, చిల్లపల్లి శ్రీనివాసరావు-గౌరీ దంపతులు అమ్మవార్లకు అయ్యవార్లకు చేనేత కళ్యాణ వస్త్ర నివేదన చేశారు. మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ దామర్ల వెంకట నరసింహ ఆధ్వర్యంలో సభ్యులు పవిత్ర నేత పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు, విభూది, ఫల పుష్పాలు తదితరాలను 11 సాంప్రదాయ వెదురు పళ్లెముల్లో అందజేసేందుకు వచ్చారు. వీరికి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణ అధికారి కేఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీలు చిల్లపల్లి మోహనరావు, అందే నాగ ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, అవ్వారు శ్రీనివాసరావు, బిట్రా శ్రీనివాసరావు బిట్రా వేణు దంపతులు. ట్రస్ట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఆలయంలోకి వెళ్తున్న శివభక్త మార్కండేయ వంశీకులు

యథేచ్ఛగా మట్టి దందా

కాకర్లమూడిలో మట్టిని తరలిస్తున్న జెసిబి

ప్రజాశక్తి-పెడన: పెడన నియోజకవర్గంలోని పట్టణ, రూరల్ ప్రాంతాల్లో మట్టి మాఫియా దందా కొనసాగుతుంది. వీటిపై కొరడా ఝులిపించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మామూలు మత్తులో తూగుతున్నారని ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. సాక్షాత్తు జిల్లా కేంద్రానికి ఆరు కిలోమీటర్లు దూరంలోనే ఈ తతంగం జరుగుతున్న సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోవడం గమనార్హం. పెడన పట్టణ, రూరల్ ప్రాంతాలైన కాకర్లమూడి, కాకర్లమూడి పాలెం, మడక, బల్లిపర్రు, సింగరాయపాలెం గ్రామాల్లో మట్టి మాఫియా యథేచ్ఛగా కొనసాగుతుంది. పట్టణంలోని కొందరు రాజకీయ నాయకులు, బడా బాబులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. పరపాలిక కార్యాలయానికి పది కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్న గ్రామాల్లోని పంట పొలాల్లో మట్టిని తరలించడానికి ఎంచుకున్నారు. రైతుల వద్ద నుంచి ట్రాక్టర్ ట్రక్కు మట్టి కేవలం 200 రూపాయలకే కొనుగోలు చేసి పట్నంలోని ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలకు, రియల్

పట్టించుకోని అధికార యంత్రాంగం

ఎస్టేట్చేసే ప్లాట్లకు, అలాగే గృహాలకు, షాపింగ్ కాంప్లెక్స్లకు 1700 నుంచి రూ.2 వేల వరకు అమ్మకాలు సాగిస్తున్నారు. రోజుకు సగటుగా 200 ట్రక్కులు పైగా మట్టిని తరలిస్తున్నారు. అంతే కాకుండా టిప్పర్లు సాయంతో రోడ్లకు కూడా ఈ మట్టిని తోలుతున్నారు. దీంతో సదరు బడా బాబులు నిత్యం రోజుకు నాలుగు నుంచి ఐదు లక్షల వరకు సొమ్ము చేసుకుంటున్నారు. మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే సాక్షాత్తు తాసిల్దార్ కార్యాలయం ముందు నుంచి ట్రాక్టర్లు ద్వారా మట్టిని తరలిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇదే కోవాలో టిప్పర్లు లారీల్లో కూడా రాత్రిపూట మట్టిని తరలిస్తున్న ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలు తావిస్తోంది. ఈ మట్టిని తరలించే వాహనాలకు సరైన ధ్రువపత్రాలు అలాగే డ్రైవర్ కు లైసెన్సు ఉన్నాయా లేదా అని పోలీసు అధికారులు తనిఖీలు చేసిన ఆధారాలు పరిశీలించాలంటే భూతద్దంలో చూడాల్సిందే. పచ్చని పంట పొలాల్లో సైతం అక్రమార్కులు వందల ట్రక్కుల మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న స్పందించాల్సిన రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారి ఒకరు ఈ బడా బాబుల వద్ద నుంచి నెలవారీ పెద్ద మొత్తంలో దండుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా పట్నంలోని తోటమాల నుంచి గుడివాడ వెళ్ళు బైపాస్ రోడ్ లో అనధికారికంగా వేస్తున్న లేఅవుట్లు అలాగే పెడన నుంచి బంటుమిల్లి వెళుతున్న హైవే రోడ్డుపై ఇరువైపులా వేసిన వెంచర్ల వద్ద నుంచి కూడా అధికారి లక్షల రూపాయలు దండుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఉన్నత ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారు లేక రాజకీయ నాయకులకు, గుత్తేదారులకు తలొగ్గి నిమ్మకుండిపోతారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

24, 25 తేదీల్లో నాంచారమ్మ జాతర

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మార్చి 24, 25వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి హెచ్.సుధాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఊరేగింపు గ్రామోత్సవ కార్యక్రమం మార్చి 11 అనగా సోమవారం నుంచి ప్రారంభమవుతుందని మొదట విశ్వనాధపల్లి గ్రామం, కుమ్మరిపాలెం, వి.కొత్తపాలెం, గాబ గ్రామాలలో ఊరేగింపులు నిర్వహించిన తర్వాత మార్చి 26వ తారీకు ఆలయంలో పున:ప్రవేశం ఉంటుందన్నారు. జాతర మహోత్సవానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పాల్గొంటారని అన్నారు. 25వ తేదీ సోమవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందని, యాత్రికులు అధిక సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయాలని కోరారు.

గుడివాడలో మాట్లాడుతున్న రజని

బంటుమిల్లిలో మాట్లాడుతున్న పద్మ

సమసమాజ నిర్మాణంతోనే మహిళలకు స్వేచ్ఛ : ఐద్వా

ప్రజాశక్తి-గుడివాడ: సమసమాజ నిర్మాణం జరిగితేనే మహిళలకు స్వేచ్ఛ ఉంటుందని ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుడివాడ సిఐటియు కార్యాలయంలో జిఎన్ఎస్ కుమారి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొని మహిళలందరూ సంఘటితమై సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు నీలం ప్రభాకర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వాణి తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి: బంటుమిల్లిలోని గుండబతుల ఆంజనేయులు భవనంలో మహిళా సంఘం కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం మండల కార్యదర్శి మాజేటి పద్మ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై ఆకృత్యాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. ఇందుకు మణిపూర్ ఘటనే నిదర్శనమన్నారు. మహిళల రక్షణ కోసం మహిళలంతా ఒక్కటే పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ధనశ్రీ, సిఐటియు మండల కమిటీ సభ్యులు లంకదాసు సుజాత, ముళ్లపూరు సర్పంచి బొడ్డు మంగమ్మ, పొదిలి అనసూయ, నాగిశెట్టి శ్రీదేవి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

చిరిచింతలలో బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ రూరల్

గుడివాడ మండలం చిరిచింతల గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహవిష్కరణ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే కొడాలి నాని గ్రామస్తులతో కలిసి జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తొలుత చిరిచింతల గ్రామ సెంటర్లో ఎంపీ సురేష్, ఎమ్మెల్యే కొడాలి నానిలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీగా గ్రామంలో పర్యటించారు. ముందుగా ఎంపీ సురేష్ వైసీపీ జెండా ఆవిష్కరించి విగ్రహ ప్రారంభోత్సవ రిబ్బన్ కట్ చేయగా, ఎమ్మెల్యే కొడాలి నాని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విగ్రహాల ఏర్పాటుకే పరిమితం అయ్యేవని.... కానీ సీఎం జగన్


మాట్లాడుతున్న నాని

అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే లాంటి మహానుయుల స్ఫూర్తితో పాలన చేస్తున్నారన్నారు. చంద్రబాబు కోటీశ్వరులు, పెత్తందారుల ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తాడే తప్ప, బలహీన వర్గాలతో పనిలేదన్నారు. సామాన్యులకు, బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్న సీఎం జగన్ నాయకత్వానికి ప్రజలందరూ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ దేశానికి గొప్ప సేవలు అందించిన మహానీయుడు జగ్జీవన్‌రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన గ్రామ పెద్దలు అభినందనీయులన్నారు. కోట్లాది రూపాయలకు టికెట్లు కొనుక్కొని డబ్బు సంచులతో వస్తున్న ఎన్నారైలను ప్రజలు తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మట్ట నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, ఎంపీటీసీ సింగవరపు ఝాన్సీ రాణి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చందనపల్లి సుందర్రావు, సర్పంచ్ తోట వీరరామయ్య, సర్పంచ్ పటాన్ గౌస్ల, జిల్లా సమైక్య ఉపాధ్యక్షురాలు తోట మునిమ్మ, వైసిపి నాయకులు కారే జోసఫ్, గద్దె రామాంజనేయులు, సింగవరపు సుబ్బారావు, ఏలేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రచయిత్రులకు సన్మానం

ప్రజాశక్తి:గన్నవరం: గన్నవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అన్నవరపు ఎలిజిబెత్‌రాణి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ప్రెసిడెంట్ ముక్కామల సుబ్బారావు, వజ్రాల శ్రీనివాసరెడ్డి, టంకాల జగన్, ఉడతా రామకృష్ణ, అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణమూర్తి, సెక్రటరీ వీసం ప్రసాదరావు పాల్గొన్నారు. అనంతరం మర్లపాలెంలో నివసిస్తున్న రచయిత్రి కోడెల యామినీ దేవి, వెంకటరత్నమ్మలను సత్కరించారు.

గురుకుల పరీక్షకు సకాలంలో రావాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: గురుకుల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని చల్లపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పీవీపీ రాణి కోరారు. ఐదవ తరగతికి అప్లై చేసిన విద్యార్థులు ఆదివారం ఉదయం గం 8:30లోపు, ఇంటర్ ప్రవేశానికి అప్లై చేసిన విద్యార్థులు మధ్యాహ్నం 12:30 గంటల్లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి హాల్ టికెట్, ఆధార్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఐదో తరగతి ప్రవేశాలకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్ ప్రవేశాలకు మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

ఆక్రమణలు తొలగించాలని నిరసన దీక్ష

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు ఒకటో వార్డు గురజాడ డొంక ప్రాంతంలో క్రైస్తవ సమాధుల స్థలంలో ఆక్రమణలు తొలగించాలని కోరుతూ క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సీబీఎం చర్చి సమీపాన క్రైస్తవులు నిరసన దీక్ష చేపట్టారు. సమాధుల స్థలంలో ఆక్ర మణలు తొలగించాలని క్రైస్తవ

ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధికారులకు లిఖిత పూర్వకం గా తెలియపరచినా పట్టించుకోపోవడంతో దీక్ష చేపట్టామని సంఘ నాయకులు తెలి పారు. క్రైస్త వసమాధులకు సరిపడ స్థలం లేకపోగా ఉన్న స్థలాన్ని అధికార పార్టీ నేత సహకారంతో ఆక్రమణకు గురైందని ఆరోపించారు. ఆక్రమణలు తొలగించి స్థలం అప్ప గించకుంటే ఉద్యమాన్ని ఉధతం చేస్తామని సంఘ నాయకులు హెచ్చరించారు. డాక్టర్ జాన్ డేవిడ్ చం టిబాబు, విజయబాబు, పుల్లయ్య పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ధ్యేయం : టిడిపి

ప్రజాశక్తి-పెడన: మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు కల్పించి, అభివద్ధి బాటలో ముందుకు నడిపించడమే ధ్యేయమని నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాగిత కష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మూడు, నాలుగు వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మైనార్టీ లకు చంద్రబాబు పెద్ద పీట వేశారన్నారు. మసీదులు అభివద్ధి, మత గురువులుకు పారితోషకాలతో పాటు పలు పథకాల కల్పించారన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు అలాగే రంజాన్ తోఫా ముస్లిం వ్యాపారులకు సబ్సిడీ పై రుణాలు కల్పించారన్నారు. ప్రతి ఏడాది అసెంబ్లీ సర్ ముస్లిం సంక్షేమ కార్పొరేషన్కు కార్పొరేషన్ కు బడ్జెట్ వారన్నారు ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో వీరికి ఒరిగిందేమీ లేదని దిగబెట్టారు దియపెట్టారు. రానున్న ఎన్నికల్లో ముస్లింలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.

మహిళల్లో కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ఎఐఒలో రూ.999లకే మహిళలకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెనమలూరు మండలం కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో రూ.4వేల విలువైన మహిళలకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలను రూ.999 ప్యాకేజీతోనే ప్రారంభించినట్లు ఎఒఐ వైద్యులు డాక్టర్ అనీల పాటిబండ్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేన్సర్, హెచ్‌పివి వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించామని, మహిళా దినోత్సవం థీమ్ బ్రేకింగ్ ది బైయస్.. అనే నినాదంతో స్థానికత కోసం సమానత అంటూ ఏఓఐలో శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమెరికన్ అంకాలజీ వైద్య బందం హాజరై హెచ్‌పివి వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కోట, ఏఒఐ రీజనల్ సీవోవో మహేందర్ రెడ్డి, డాక్టర్ సాయికష్ణ కొల్లూరు, ఏవోఐ జోనల్ డైరక్టర్ పి.వి.ఆర్. కిరణ్, డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి, ఏవోఐ వైద్య బందం పాల్గొన్నట్లు తెలిపారు. రూ.999 ప్యాకేజి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫోర్ట్స్ జాబితాలో 'అంకుర' విద్యార్థులకు స్థానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అత్యున్నత విద్యా సంస్థ అంకుర నెక్స్ట్ వేవ్ సంస్థకు చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు 2024 ఫోర్ట్స్ జాబితాలో స్థానం సాధించారని సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనుపమ్ పెదార్ల తెలిపారు. నగరంలోని అంకుర సంస్థలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అనుపమ్ మాట్లాడుతూ విద్యారంగంలో విశేష అనుభవం గల వారితో అత్యుత్తమ విద్యార్థులను ఎంపిక చేసిందన్నారు. ఇందులో ఏలూరుకు చెందిన అనుపమ్, సూర్యాపేటకు చెందిన శశాంక్‌లు స్థానం సంపాదించారని తెలిపారు. అత్యున్నత స్థాయి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడంతోపాటు మంచి స్కిల్స్‌ను పెంపొందించుకున్నారని తెలిపారు. నెక్స్ట్ వేవ్ సంస్థ ఎంతో మంది విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు చక్కటి స్కిల్స్‌ను అందిస్తుందని పేర్కొన్నారు.

'కలలకు రెక్కలు' పథకం ప్రారంభిస్తాం

టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం, మాజీ ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వచ్చే ఎన్నికల్లో టిడిపి – జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఆడపిల్లల భవిష్యత్తు కోసం "కలలకు రెక్కలు" అనే పథకాన్ని ప్రారంభిస్తామని టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఆ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ అభ్యర్థి శ్రీరామ్ తాతయ్య తెలిపారు. పట్టణంలోని నెట్టెం రఘురామ్ నివాసంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక పథకానికి ముందడుగు వేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతోపాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. మహిళలు వెబ్‌సైట్ kalalakurekkalu.comలో రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్టర్ చేసుకున్న వారు సర్టిఫికేట్ పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోయిన రాణి, కన్నెబోయిన రామలక్ష్మి, షేక్ సిరాజూన్, గుగులోతు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పలు దేవాలయాల్లో శివరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి వత్సవాయి, చందర్లపాడు : మండలంలోని ఇందుకుపల్లి బాల కోటేశ్వర స్వామి దేవాలయం, అంగాల్లో శివపార్వతి పరమేశ్వర స్వామి దేవాలయం, భీమవరం గ్రామ పరిధిలో మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం శివరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆయా ఆలయాల చైర్మన్లు పాల్గొన్నారు. లింగాల గ్రామంలో శివాలయం వద్ద జల్లు స్నానం ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన చందర్లపాడులోని శ్రీ గోవిందం సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 36వ సంవత్సర శాంతికళ్యాణ మహోత్సవం వేదమంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం సుమారు 3,500 మందికి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం చందర్లపాడు మండల అధ్యక్షులు ములుగు వీరాచారి, గ్రామ అధ్యక్షులు, గుడి చైర్మన్ పడకండ్ల వీర బ్రహ్మాచారి, శ్రీరాముల గురు బ్రహ్మాచారి ఓంకారాచారి, రంపిచర్ల శ్రీకాంత్, పోలిశెట్టి బ్రహ్మం, శ్రీరాములు అనంతాచారి కూరపాటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి – తిరువూరు, వత్సవాయి : తిరువూరు ఆస్టర్ రమేష్ అమరావతి ఆసుపత్రిలో శుక్రవారం ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరువూరు ఆర్డీఓ కె.మాధవి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి పాల్గొని మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గుర్తుచేశారు. స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందన్నారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ, చైర్‌పర్సన్, వ్యవసాయ మండల అధికారిణి పద్మలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా విభాగం నాయకురాలు కొల్లిపర విజయ లక్ష్మి, డాక్టర్లు కోనేరు. కావ్య, మధు కీర్తి, రాయల నాగచంద్రకళ, ఆసుపత్రి మహిళ సిబ్బంది పాల్గొన్నారు. పిఆర్‌టియు ఆధ్వర్యాన శుక్రవారం వత్సవాయిలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్ష ప్రధానా కార్యదర్శులు అద్దంకి సుధాకర్, ఓరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10 మంది సీనియర్ ఉపాధ్యాయులకు వత్సవాయి ఎంఇఒ ఎల్.నాగరాజు చేతుల మీదుగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వత్సవాయి జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, పోలంపల్లి పాఠశాల హెచ్‌ఎం జ్యోతి, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కెవి.శ్రీనివాసరావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కె.లక్ష్మి, మండల మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, జిల్లా నాయకులు కె.వెంకటరెడ్డి, నజీర్, అనితశ్రీ పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అంజిబాబు

ప్రజాశక్తి - తిరువూరు : బిసి సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా గంపలగూడెం మండలం అనుముల్లంక గ్రామానికి చెందిన పోతురాజు అంజిబాబు నియమితులయ్యారు. ఈమేరకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.మారేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీరాణి చేతుల మీదుగా అంజిబాబుకు నియామక పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాలసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

10న జీ తెలుగులో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగు ప్రేక్షకులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 10వ తేదీన ప్రత్యేక వినోధభరిత కార్యక్రమంతో పాటు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఛానల్ ప్రతినిధి రాజా రమేష్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జీ తెలుగు ఛానల్‌కు సంబంధించి ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సాహం నటీనటులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు గ్రామ కాపురస్తుడైన పజ్జూరు రాంబాబు S/o కృష్ణారావు. అను నాకు ఆత్కూరు గ్రామంలో r.s.no.214/1 లో 60 సెంట్లు, 214/2 లో 38 సెంట్లు మాగాణి భూమి కలదు. ఈ భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ది. 15-02-2024 వ తేదీన కట్టుబడిపాలెం నుండి జి. కొండూరు బస్సులో వస్తున్నప్పుడు నా ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. వాటి నంబరు 98/1995, 3210/2008. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కు 8341434340 తెలుపగలరు.తగిన పారితోషకం ఇవ్వబడును.

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.276/2023

బిట్వీన్:
పల్లం తులశమ్మ ...వాది
మరియు
పల్లం కిషోర్ రాజేంద్రకుమార్, తండ్రి: లక్ష్మణరావు, రాజుపేట, తిరువూరు, యన్.టి.ఆర్.జిల్లా.
...1వ ప్రతివాది

పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయాలు మీకు సమన్లు పంపినా గాని మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున పై నెంబరు దావాలోని హాజరు నిమిత్తము ది.3-4-2024 వ తేదిన వాయిదా వేసియున్నారు. కాబట్టి మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషములకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలను తెలియపరచగలరు. లేని యెడల పరోక్షముగా విచారణ జరిపి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయటమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

మేకల రవి,
న్యాయవాది, తిరువూరు,
సెల్:9491958845.

మొదటిపేజీ తరువాయి

సవాల్‌గా ట్రాఫిక్ నియంత్రణ

అమలు చేయాలని భావించారు. నగరంలో చిన్నవి, పెద్దవి కలిపి సుమారు 60 ట్రాఫిక్ కూడళ్లు ఉన్నాయి. అన్నింటిని అనుసంధానం చేసి ఐటిఎంఎస్ ద్వారా కంట్రోల్ చేయాలని భావించారు.

ఐటిఎంఎస్ వ్యవస్థ

ఐటిఎంఎస్ అనేది కెమెరాలతో కూడిన కత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వ్యవస్థ. అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ (ఏటిసిఎస్), ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్ (టిఇఎస్), ఇన్ఫర్మేషన్ డిస్సెమినేషన్ సిస్టమ్ (ఐడిఎస్), ట్రాఫిక్ సర్వైలెన్స్ సిస్టమ్ (టిఎస్ఎస్) ట్రాఫిక్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్ (టిసిసిసి) వంటి ఐదు అధునాతన ఫీచర్‌లతో ఇది పనిచేస్తుంది. ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా సిబ్బందిపై భారాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇది వేగ పరిమితి, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ మాట్లాడటం, ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలకు చెక్ పెడుతుంది. సిగ్నల్ పాయింట్లలో వెహికల్–డిటెక్టింగ్ కెమెరాలు ఇన్‌స్టాల్ చేస్తారు. తద్వారా కెమెరాలు జంక్షన్‌లోని వాహనాల సంఖ్యను గుర్తించడంతోపాటు సిగ్నల్ బజర్‌కి డేటాను పంపుతుంది. ఇది అల్గోరిథం ఆధారంగా పనిచేస్తుంది. దీనిని అమల్లోకి తేవడం ద్వారా ట్రాఫిక్‌ను పూర్తి స్థాయిలో నియంత్రించవచ్చని భావించారు. అయితే అది నేటికీ అమల్లోకి రాకపోవడంతో బెంజిసర్కిల్ వంటి ప్రధాన సెంటర్లలో వాహనదారులకు, ట్రాఫిక్ సిబ్బందికి సమస్యలు తప్పడం లేదు.

టిడిపి, జనసేన వ్యూహం...లాభమా ? నష్టమా ?

భావిస్తున్నారు. బిజెపికి అవనిగడ్డ గత ఎన్నికల్లో అరశాతం కూడా ఓట్లు రాలేదు. దీంతో బిజెపి పొత్తుకు వెంపర్లాటం నష్టం చేస్తుందనే అభిప్రాయంగా ఉంది. మైనార్టీల ఓట్లు మచిలీపట్నం, గన్నవరం, మైలవరం, విజయవాడ పశ్చిమ, పెనమలూరు నియోజకవర్గాల్లో తీవ్ర ప్రభావం చూపుతాయని భావిస్తున్నారు.

టిడిపి, జనసేన ఓట్లు కలుస్తాయా?

గత సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, వైసిపిలు ప్రధాన ప్రత్యర్థులుగా బరిలో దిగాయి. జనసేన...వామపక్షాలు, బిఎస్‌పితో కలిసి పోటీ చేసింది. జనసేన జిల్లాలోని అవనిగడ్డ, పెడన, మచిలీపట్నం స్థానాల్లో గణనీయ సంఖ్యలో ఓట్లను సాధించింది. మచిలీపట్నంలో 17 వేలు, పెడన, అవనిగడ్డలో 25 వేల వరకు ఓట్లు పోలయ్యాయి. టిడిపి, జనసేన పొత్తులో భాగంగా రెండు పార్టీల ఓట్లతో మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు అత్యధిక అసెంబ్లీ స్థానాలు టిడిపి, జనసేన పార్టీలు గెలుపొందుతాయని కొందరు నేతలు అంచనా వేస్తున్నారు.

సెంట్రల్‌లో సిపిఎంను గెలిపించాలని కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : బిజెపిని గద్దె దించాలని, బిజెపికి కొమ్ముకాస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలకు బుద్ధి చెప్పాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గుణదల సెంటర్‌లో శుక్రవారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోటా కళ్యాణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ, లౌకిక పరిరక్షణకు నిలబడి పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. మతోన్మాద బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షకీలా, ఇనయ్ తుల్లా, ఇబ్రహీం, అబ్దుల్ రజాక్ ప్రస్సన్నరావు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్యాలయం - ఎనికేపాడు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 50/2024 **తేది: 06-03-2024**

యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామపంచాయితీ కార్యాలయము నందు ఈ దిగువ తెల్పిన పనులు నిమిత్తము 2024-25వ సం॥మునకు సప్లైచేయుటకు ది:13-03-2024వ తేది ఉదయం గం॥ 11-00లకు సీల్డు టెండర్లు గ్రామపంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి వలన అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తీసుకొనబడును, అదేరోజు ఉదయం గం॥11-30 ని.లకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ॥నెం	పనిపేరు	టెండరు కాలము	ధరావత్తు
1.	గ్రామపంచాయతీ పారిశుధ్య పనుల నిర్వహణకు స్వీపర్లు మరియు డ్రెయిన్ క్లీనర్లు 32 మందిని సప్లైచేయుటకు	1-4-2024 నుండి 31-3-2025 వరకు ఒక సం॥ర కాలము	5000/-
2.	వీధిదీపముల నిర్వహణము ఎలక్ట్రీషియన్లు (2)ఇద్దరు వ్యక్తులను సప్లైచేయుట	॥	
3.	మంచినీటి సరాఫరా నిర్వహణకు పైపు లైను ఫిట్టర్లు (2) ఇద్దరు వ్యక్తులను సప్లైచేయుట	॥	
4.	ట్రాక్టర్లు డ్రైవర్లు మరియు వ్యాన్ డ్రైవరు (4) నాలుగురు వ్యక్తులను సప్లైచేయుట	॥	

నోట్: 1. గ్రామపంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరపబడును.
2. గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

వి. ప్రసాదరావు, కార్యదర్శి
గ్రామపంచాయితీ, ఎనికేపాడు

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD

MVOP. NO.1844 OF 2023

Between:
Pushpalatha Gaja Rao and others.
...Petitioner
AND
Smt.Ch. Sireesha and Others.
....Respondents
To,
1. Esha,W/o.Ramesh,Occ:Owner of Scooty bearing No.AP 39-QZ 6935, R/o. H.No.9-157,Kummari Bazar, Nadim, Tiruvuru,Nuzividu,Krishna Dist,(A.P.)
....Respondent 1
2. S.Priya Chandran Babu,S/o. Venkat Rao, Occ : Rider Of Scooty,Bearing No. AP 39-QZ 6935,R/o.H.No.1/52/1, Girls High School, Mylavaram, Nuziveedu, Krishna Dist.
....R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner.

The Hon'ble Court posted the above case on **28 -3-2024 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

M/S. G. SAI BABU,
ADVOCATE
H.NO. 11-5-410/2/5,
VenkateshwaraColony,
Saroor Nagar,Hyderabad.

ఆగిరిపల్లి రోడ్డులో పడకేసిన పారిశుధ్యం

ఆగిరిపల్లి రోడ్డులో చెత్త కుప్పల వద్ద పందులు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం పంచాయతీలో చెత్త సమస్య మళ్లీ మొదటకు వచ్చింది. ఆగిరిపల్లి రోడ్డులో చెత్తను డంప్ చేస్తున్నారు. అక్కడ చెత్త పోయడంపై స్థానిక రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. చెత్త నుంచి వస్తున్న దుర్వాసన తగలబెట్టడంతో ఎగసిపడుతున్న పొగతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గన్నవరం పంచాయతీ అధికారులు పాలకవర్గ సభ్యులు తలలు పట్టుకుంటున్నారు. చెత్త డంపింగ్ యార్డ్ కేటాయింపుకు జిల్లా అధికారులు సైతం పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై గన్నవరం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ట్రాక్టర్లో చెత్తను తీసుకెళుతున్న అధికారులు, పేదల పేటలను విస్మరించడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ పరిధిలో 53 మంది పారిశుధ్య కార్మికులున్నారు. పట్టణంలో 21 వార్డులు ఉండగా రోజుకు 7 ట్రాక్టర్ల చెత్త సేకరిస్తున్నారు. ఈ చెత్తను గొల్లనపల్లి పరిధిలో ఉన్న వారి గోతుల్లో పోయడానికి అనుమతి ఇచ్చినా స్థానికులు వ్యతిరేకించడంతో పరిస్థితి రివర్స్ అయింది. ఆగిరిపల్లి రోడ్డులో పోస్తే ఊరుకోమని రైతుల అడ్డం తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో పరిశుద్ధ కార్మికులు చెత్తను రోడ్ల పక్కన వేసి తగలబెడుతున్నారు. జిల్లా కలెక్టర్ చెత్త డంపింగ్ కు గొల్లనపల్లి ఏరియాలో ఆర్ఎస్ నెంబర్ 88 లో స్థలం కేటాయిస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చారు. కానీ రెవెన్యూ అధికారులు స్థలం చూపించడానికి ముందుకు రావడం లేదు. దీనికి తోడు గొల్లనపల్లి గ్రామస్తులు గన్నవరం చెత్త మా ఏరియాకి తీసుకురావద్దని అడ్డం తిరిగారు. దీంతో చెత్త డంపింగ్ పెద్ద సమస్యగా మారిపోయింది. 25వేల మంది జనాభా ఉన్న గన్నవరం పట్టణంలో చెత్త డంపింగ్ కు స్థలం లేకపోవడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు రోజులకు,మూడు రోజులకు ఒకసారి చెత్తను పోగేస్తున్న పరిస్థితి ఉంది. చెత్తను పారవేయడానికి స్థలం లేదని అందుకే చెత్తను తీసుకువెళ్లడం లేదని సిబ్బంది చెప్తున్నారు. ఎమ్మార్వో కార్యాలయం గోడ పక్కన చెత్తకుప్పలు వేసి నిప్పు పెడుతున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి పక్కనే చెత్తకుప్పలు వేసి నిప్పు పెడుతున్నారు.ఆగిరిపల్లి రోడ్డులో, బుద్ధవరం రోడ్డులో, ముస్లిం పేట ఏరియాలో చెత్తను తగలబెడుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డులో పెద్ద గొయ్యి చేసి దాంట్లో చెత్త వేసి నిప్పు పెట్టడంతో విపరీతంగా పొగకమ్ముతోంది. ఇలాగైతే చెత్తను పారవేయడానికి స్థలం లేక ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి మురుగు కంపు కొడుతుందని, రోగాలు వ్యాపిస్తాయని జనం ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శివాలయాలు కిటకిట

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండల పరిధిలోని దక్షిణకాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లి గ్రామం శివనామ స్మరణతో మారుమోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెదకళ్లేపల్లి యాత్రికులతో కిక్కిరిసింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో పెదకళ్లేపల్లి గ్రామం ఇసుకవేస్తే రాలనంతగా కిటకిటలాడింది. శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు యాత్రికులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యాత్రికులకు ఉచిత మజ్జిగ, పులిహోర ప్రసాదం, అన్న సమారాధన ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతి బసు, యువనేత సింహాద్రి వికాస్ బాబు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ స్వామిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో యాత్రికులకు ఉచితంగా కూల్ డ్రింక్స్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా పెదకల్లేపల్లి గ్రామానికి వచ్చిన యాత్రికులకు వెంకటాపురం గ్రామానికి చెందిన కోనేరు వెంకటరామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున కోనేరు సరోజిని ఆధ్వర్యంలో సియో 30 వేల మందికి ఉచిత కూల్ డ్రింక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల కృష్ణ, కందులు శ్రీనివాసరావు, మోటుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం మండలం చిక్కవరం గ్రామ పరిధిలోని బ్రహ్మయ్య లింగేశ్వర స్వామి కొండపై శుక్రవారం శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ట్రస్థి అన్నే లక్ష్మణరావు ఆధ్వర్యంలో వేడుకలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిక్కవరం, బీబీ గూడెం, గొల్లనపల్లి, కొత్తగూడెం వీరపనేని గూడెం మెట్లపల్లి గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముస్తాబాద గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి గుహాలయమును గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సందర్శించారు. గన్నవరం కోనయ్య చెరువు వద్ద ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా పది వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. గన్నవరం, బీబీ గూడెం పురుషోత్తపట్నం, బి ఎన్ పురం గ్రామాలకు చెందిన యాత్రికులు ఈ కార్యక్రమంలో పాల్గొని శివపార్వతుల కళ్యాణ వేడుకలను తిలకించారు. **పెడన:** పట్టణంలోని పలు శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ గంగా పార్వతీ సమేత అగస్టేశ్వర ఆలయం, శ్రీ సదాశివ లింగేశ్వర దేవస్థానం బ్రహ్మపురం, పోలవరపుపేటలోని భజన గుడి, నడుపూరులోని శివాలయంలో ఆలయాల వద్ద యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. **ఉయ్యూరు:** మహాశివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం ఉయ్యూరు మండల పరిధి గ్రామాల్లో శివాలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. శ్రీజగదాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు యాత్రికుల రద్దీ అధికంగా ఉంది. ఆలయ పాలక మండలి చైర్మన్ కుటుంబరాజు, ఇతర సభ్యులు టెంట్లు వేసి యాత్రికులకు అసౌకర్యం కలగాకుండా చర్యలు చేపట్టారు. చినఓగిరాల, కాటూరు, పెదఓగిరాల, ముదునూరు, కలువపాముల, శాయిపురం, ఆకునూరు గ్రామాల శివాలయాల్లో యాత్రికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. **మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం నగర పరిధిలోని 32వ డివిజన్‌లో ఉన్న నాగులేరు వద్ద వేకువజాము నుంచే యాత్రికులు పోటెత్తారు. అనంతరం 31వ డివిజన్‌లోఉన్న శివగంగ ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. **గూడూరు:** గూడూరు మండల పరిధిలోని కంకటావ గ్రామంలో వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఇఒ తిక్కెట్టి వీర వెంకట మోహన్‌రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. **అవనిగడ్డ:** మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పలు రాజకీయ పార్టీల నాయకులు ఉత్సవాలకు వచ్చిన యాత్రికులు పులిహోర అందజేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మాదివాడ వెంకటకృష్ణ, గుడివాడ శేషుబాబు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. వేకనూరు పీహెచ్సీ వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించగా డాక్టర్ రాహుల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఆలయ ఈవో యార్లగడ్డ వాసు, గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం కార్యక్రమాలను పర్యవేక్షించారు. **ఘంటసాల:** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఏకరాతి ప్రసన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), శ్రీరామ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాసం రామకృష్ణ, కొండవీటి కోటి, మాదాసు వినయ్, కోన హరీష్, మేక పుల్లయ్య, జీళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం, గౌరీశంకరపురంలోని చిన్న శివాలయం, బేతవోలులోని శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం, బైపాస్ రోడ్డులోని శ్రీఉమా నాగలింగేశ్వర స్వామి క్షేత్రం తదితర దేవస్థానాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తారు. **చల్లపల్లి:** యార్లగడ్డలోని ప్రాచీన పుట్టతీర్థం శ్రీ నాగమల్లి కోటేశ్వర స్వామి వారి దేవాలయం యాత్రికులతో పోటెత్తింది. శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గ జనసేన సైనికుడు మాదివాడ వెంకటకృష్ణ అందించిన ఆర్థిక సహాయంతో చోడగం విమలకృష్ణ, జన సైనికులు యాత్రికులకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు.

హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలంలోని పెరికీడు గ్రామంలో శ్రీముక్తికాంత సమేత ముక్తేశ్వరాలయంలో తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ముక్తేశ్వరునికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వీరవల్లి గ్రామంలోని కొండేశ్వరి స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కిటకిటలాడుతున్న పెదకళ్లేపల్లి ఆలయం

గన్నవరంలో భారీ అన్న సమారాధన

అవనిగడ్డలో మజ్జిగ పంపిణీ

మోపిదేవిలో కూల్‌డ్రింక్స్ పంపిణీ

మైత్రీ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మైత్రీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మచిలీపట్నం ఆర్టీసి డిఎం టి.పెద్దిరాజు పేర్కొన్నారు. మైత్రీ ఫౌండేషన్ 300 కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నోబెల్ కాలనీ లోని ఎవిలిన్ గర్ల్స్ హోమ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పెద్దిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా మరియు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, ప్రత్యేకించి బాలబాలికల కోసం రూపొందించిన కార్యక్రమాలు ఉన్నత విలువలతో కూడి ప్రతి ఒక్కరిలో సమాజ సేవ పట్ల ప్రేరేపణ కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, అధ్యక్షులు వేణు కుమార్, కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

టిడిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మాజీ మంత్రి టీడీపీ పోలీస్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టిడిపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన అభ్యర్థి కొల్లు రవీంద్ర విజయాన్ని కాంక్షిస్తూ నగరంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల సైకో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రం ఏ విధంగా మారిందో ప్రజలదరు చూశారని కాబట్టి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేన అభ్యర్థులనందరిని గెలిపించి రాష్ట్రాభిద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే టిడిపి హయంలో మచిలీపట్నం నియోజక వర్గంలో జరిగిన అభివద్ధిని కొనసాగించలంటే మరో సారి తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ర్యాలీలో టిడిపి జిల్లా అధ్యక్షులు నారాయణరావు, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల వైద్య విభాగం ప్రారంభం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: హనుమాన్ జంక్షన్‌లోని ప్రముఖ వైద్యులు దుట్టా రామచంద్రరావుకు చెందిన సీతామహలక్ష్మీ నర్సింగ్ హెూమ్ లో చిన్న పిల్లల వైద్య విభాగం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఆంధ్రా హస్పటల్స్ డైరెక్టర్, పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ పి.వి.రామారావు చేతుల మీదగా గురువారం లాంఛనంగా ప్రారంభించారు. నూతనంగా ప్రాక్టీస్ చేపట్టిన పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ మత్తి శ్రీరామ్ కు పలువురు డాక్టర్లు, పుర ప్రముఖులు శుభాభినందనలు తెలిపారు. చిన్న పిల్లల ఐసీయూ విభాగాన్ని ఐఎంఎ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.శ్రీనివాసరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావు, డాక్టర్ ఎంఎస్వీబీ కోటేశ్వరరావు, డాక్టర్ గల్లా రాజేశ్వరరావు, డాక్టర్ దుట్టా శ్రీ వినీత, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ వీరమాచినేని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-పమిడిముక్కల: ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి ఉమెన్స్ హాకీ పోటీలకు ఎంపికైన బాలికలకు పమిడిముక్కల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక్కలగడ్డ కేశవనారాయణ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు కాసాని హేమ, జోలపూడి అరుణ, జన్మ కావ్య, నాగప్రసన్న ఎంపికయ్యారని తెలిపారు. చదువుతో పాటు ఆటలతో నైపుణ్యం సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

దేశ వ్యాప్తంగా పారిశ్రామిక వేత్తలు హాజరు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలోని ప్రముఖ పారిశ్రామిక ప్రదర్శనల సంస్థ బెస్ట్ ఎంటర్‌ప్రైజెస్, ఇండోర్ ఇన్ఫో లైన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నగరంలోని ఎస్.ఎస్.కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ ప్రదర్శ నను విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని పరిశ్రమలలో పని చేసే వారికి తెలుసుకునేందుకు ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇండోర్ ఇన్ఫోలైన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.కె.అగర్వాల్ మాట్లాడుతూ, విజయవాడ నగరంలో తొలిసారిగా పారిశ్రామిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రదర్శనను నగరంలోని లబ్బీపేట ఎస్.ఎస్.కన్వెన్షన్‌లో ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ ఎక్స్‌పోలో దేశం నలుమూలల నుండి పరిశ్రమల నిర్వాహకులు తమ ఉత్పత్తులు ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. సుమారు 10 వేల మంది విజిటర్స్ సందర్శిస్తారని తెలిపారు. పారిశ్రామిక ఆటోమిషన్, మిషన్ టూల్స్, బెరింగ్స్, వెల్డింగ్ పరికరాలు, పవర్ టూల్స్, కటింగ్ టూల్స్, సైంటిఫిక్ పరికరాలు, లాబ్ పరికరాలు, ప్రీ ఇంజనీరింగ్ మెటీరియల్స్, తదితర ఉత్పత్తులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ప్రతినిధులు బయన వెంకటరావు, ఎం.రామచంద్రరావు, డి.దుర్గప్రసాద్, జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఎ.నరసింహారావు, టి.వి.నాగేశ్వర రావు, కె.రామకృష్ణ, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

డాక్టర్ వసిఎస్‌ను సందర్శించిన తానా కార్యదర్శి రాజా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) కార్యదర్శి కసుకుర్తి రాజా విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్‌ను శుక్రవారం సందర్శించారు. కృష్ణా మిల్క్ యూనియన్ సభ్యులైన పాడి రైతులకు వీసీఎస్ అందిస్తున్న ఉచిత వైద్య సేవల గురించి ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గుంటూరు వరుణ్‌ను అడిగి తెలుసుకున్నారు. మిల్క్ యూనియన్ సభ్యులుగా ఉన్న 1 లక్షా 50 వేల మంది రైతులకు గానూ, గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది జనవరి వరకు తొలి విడతగా 1700 మంది రైతులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని, వారిలో ప్రాథమికంగా సమస్య ఉన్నట్లు గుర్తించిన 940 మంది రైతులకు యాంజియోలు చేసి, అవసరమైన వారికి స్టంట్లు, సిపిబిజీలతో పాటు, 23 లక్షల విలువ చేసే టావీ చికిత్సలను కూడా ఉచితంగా చేస్తున్నట్లు డాక్టర్ వరుణ్ వివరించారు. తానా వేదికగా సేవాభావంతో మొదలైన ఈ మహత్కార్యంలో తమ వంతు కర్తవ్యాన్ని తాము కూడా నెరవేర్చుతామని ఈ సందర్భంగా రాజా హామీ ఇచ్చారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుతో కలసి, బుధ, గురువారాల్లో స్టంట్‌లు వేయించుకున్న రైతులను రాజా పరామర్శించారు.

చికిత్స చేయించుకున్న రైతులతో వైద్యులు

ఘనంగా వేగ జ్యూయలర్స్ వార్షికోత్సవం

- సినీ నటి ఈషా రెబ్బా సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : లబ్బీపేట నందమూరి రోడ్డులోని వేగ జ్యూయలర్స్ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సినీనటి ఈషా రెబ్బా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. విజయవాడ నగరంలో వేగ జ్యూయలర్స్ స్థాపించిన మొదటి ఏడాదిలోనే ఎంతో మంది ఆదరాభిమానాలు పొందిందని, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి మహిళలకు చక్కటి ఆభరణాలను అందించాలని కోరారు. సంస్థ అధినేతలు వనమా నవీన్‌కుమార్, వనమా సుధాకర్ మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా బంగారం, డైమండ్ ఆభరణాల తయారీ, తరుగు ఛార్జీలపై 50 శాతం వరకు తగ్గింపు, డైమండ్ జ్యూయలరీ క్యారెట్ ధర రూ.54వేలు మాత్రమే అన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈనెల 18వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు. ఆఫర్లు కాలంలో తమ షోరూమ్‌కు విచ్చేసిన ఖాతాదారులకు ఒక లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని, లక్కీ డ్రా మార్చి 19వ తేదీ సాయంత్రం 6 గంటలకు తీయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాల్లో ఇషా, వేగ జ్యూయలర్స్ అధినేతలు

శామ్‌సంగ్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్ కంపెనీ అయిన శామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌ను ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి కె.కుమారన్ తెలిపారు. బెంగుళూరు, వంటి మెట్రో ప్రాంతాలకే పరిమితమైన అతిపెద్ద స్టోర్‌ను నగరంలో కూడా ప్రారంభించామని వినియోగదారులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ స్టోర్ వినియోగ దారులకు ఆకర్షణీయమైన అనుభవాలను అందిస్తుం దన్నారు. దీనితో పాటు కనెక్టెడ్ డివైజ్ ఎకోసిస్టమ్, సామ్‌సంగ్ స్మార్ట్ థింగ్స్ ఆయా ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు వివిధ రకాలైన వస్తువులు ఉంటాయని తెలిపారు. అన్ని ఉత్పత్తులతో పాటు, సేవలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

చిరువ్యాపారులకు అండగా సిపిఎం : బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : చిరు వ్యాపారులకు, మత్స్యకారులకు అండగా నిలిచే కమ్యూనిస్టులను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పంపడానికి సంపూర్ణ మద్దతునివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీసెంట్‌రోడ్‌లోని మహంతి మార్కెట్ (ఫిష్ మార్కెట్) చిరు వ్యాపారుల సమావేశం స్థానిక శ్రీశ్రీ భవన్‌లో గురువారం జరిగింది. పెద్ద సంఖ్యలో హాజరైన చిరువ్యాపారులు హాజరుకాగా, వారిలో మహిళలు అత్యధిక సంఖ్యలో వచ్చారు. నగరపాలక సంస్థ అధికారులు, పోలీసులు, ఇతర అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను చిరు వ్యాపారులకు నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ... దశాబ్దాలుగా చిరు వ్యాపారులు ఐక్యంగా నిలిచి సిపిఎం, సిఐటియు అండతో ప్రభుత్వాలపై పోరాడి తమ వ్యాపారాలను, మార్కెట్‌ను రక్షించుకున్నారన్నారు. ఫిష్‌మార్కెట్‌లోని చిరు వ్యాపారులకు అండగా నిలిచే కమ్యూనిస్టుల విజయానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా చిరు వ్యాపారులు ఐక్యంగా నిలిచి సిపిఎం, సిఐటియు అండతో ప్రభుత్వాలపై పోరాడి తమ వ్యాపారాలను, మార్కెట్‌ను రక్షించుకున్నారన్నారు. మహంతి మార్కెట్ రక్షణకై నిలిచిన సిపిఎం అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాధ్ మాట్లాడుతూ... అభివృద్ధి పేరుతో వ్యాపారాలు నిలిపి వేసే చర్యలు తగదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల వ్యాపారులను దెబ్బ కొట్టడానికి శతవిధాల ప్రయత్నించిందన్నారు. మార్కెట్‌లో మత్స్యకారులపై అద్దెలు ఇప్పటికే ఎక్కువగా ఉన్నాయన్నారు. కరోనా సమయంలో మార్కెట్లో మూతపడ్డాయి. అద్దెలు రద్దు చేయలేదని, చిరు వ్యాపారులు బకాయిలు పడ్డారన్నారు. ఇప్పటికే చేపలు, మాంసం ఆన్లైన్ వ్యాపారాలు ప్రవేశించి మత్స్యకారులు, చిరు వ్యాపారుల పొట్టగొడుతున్నాయన్నారు. సిపిఎం, సిఐటియు చిరు వ్యాపారులకు అండగా నిలబడతాయన్నారు. వైసిపి నేతలు ఎన్నికల ముందు మార్కెట్ అభివృద్ధిపై కపట ప్రేమ కురిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నేతలు వై సుబ్బారావు, బి.లక్ష్మణ మహంతి మార్కెట్ వర్తక సంఘం నేతలు నారాయణ, శ్రీనివాసరావు, రమేష్, మహేష్, జ్యోతి, సయ్యిద్అతావాల, కరుణమ్మ, రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.జి.వి.సరిత - ఎఫ్‌ట్రానిక్స్‌లో మహిళాభివృద్ధిపై సదస్సు

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళలు నేడు అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఉంటున్నారని, మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.జి.వి.సరిత అన్నారు. బృందావన్ కాలనీలోని ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ శుక్రవారం ఉదయం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సరిత మాట్లాడుతూ మహిళలు నేడు ఎంతో మంది వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానంలో ఉన్నారని ఇది మహిళల విజయం అన్నారు. ఎఫ్‌ట్రానిక్స్ సంస్థలో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే ఏదైనా చేయగలరని అందుకు ఉదాహరణే తమ సంస్థలో ఎక్కువ మంది మహిళలకు ఉండటంతో పాటు సంస్థ అభివృద్ధిలో కూడా వారు భాగస్వాములవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ డి.ప్రశాంతి పలువురు ఉద్యోగులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

సరితను అభినందిస్తున్న దృశ్యం

మార్పు కోరుతూ కరపత్రాల పంపిణీ

సింగ్‌నగర్, శాంతినగర్‌లో సిపిఎం నేతల పర్యటన

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడను మారుద్దాం అంటూ అజిత్ సింగ్‌నగర్, శాంతినగర్ 61వ డివిజన్లో ఇంటింటికీ కరపత్రాలు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విజయవాడలో ఎన్నో ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా విజయవాడ నగర అభివృద్ధికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుందని అన్నారు. ఒక్క పరిశ్రమ లేదని పదిమందికి ఉపాధి చూపే ఒక పరిశ్రమను పెట్టలేదు చదువుకున్న యువత ఇతర రాష్ట్రాల దేశ విదేశాలకు పోవాల్సి వస్తుందని నగరంలో సరైన అభివృద్ధి లేదని బైపాస్ రోడ్డు లేవు విజయవాడ నగరంలో అభివృద్ధి లేదు కానీ దోమలు మాత్రం విపరీతంగా అభివృద్ధి చెందాయని అన్నారు. దోమల తెరలతో కనీసం ప్రాణాలు కాపాడుకుందాం అనుకుంటే వాటిని కూడా ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని అన్నారు. జనం కోసం పాలకులపై నిరంతరం పోరాటం సాగిస్తున్న సిపిఎంను గెలిపించాలని పార్టీలు మార్చే నేతలకు బుద్ది చెప్పాలని రెండుసార్లు బిజెపి మోడీ గెలిస్తే గ్యాస్ రేట్లు 1200 అయ్యిందని మూడోసారి గెలిస్తే గ్యాస్ బండ 2000 రూపాయలకు వెళ్తుందని అందుకే బిజెపి మోడీని గద్దె దించాలని అన్నారు. బిజెపి మోడీని ఓడించాలని కమ్యూనిస్టులకు ఒక్క అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కండ్రికలో నిర్వహించిన పాదయాత్రలో సెంట్రల్ సిటీ సిపిఎం కార్యదర్శి బి.రమణారావు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ సిహెచ్.శ్రీను 61 డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి శివ పార్వతి సిఐటియు సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు అవగాహన కల్పిస్తున్న బాబూరావు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీరిల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.